అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :07 | పేజీలు :05




## మానసిక ఒత్తిళ్ల తోప్రమాదం


- క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

05

## వన దేవతలకు సీతక్క మొక్కులు



05




## పాత్రదారుల్లో ఎవరెవరు?

- రాంపూర్ భూభాగోతంపై ప్రభుత్వ నిఘా విభాగాల ఆరా
- వ్యవసాయ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో లోతుగా సమాచార సేకరణ
- అప్పటి తహసీల్దార్, ఆర్ఐ కీలకంగా వ్యవహరించారని గుర్తింపు!
- 'అక్షరదర్బార్' కథనాలపై రెవెన్యూ శాఖలో చర్చ

02



## ఘరానా దంపతుల ఆటకట్టు !

- సులువుగా డబ్బు సంపాదించేందుకు పథకం..
- గంజాయి రవాణాను ఎంచుకున్న భార్యభర్తలు
- ఒడిషా నుంచి సూరత్‌కు రైలులో చేరవేత
- వరంగల్‌లో పోలీసులకు పట్టుబడిన నిందితులు

03

# టార్గెట్ శంకర్‌నాయక్!

- భూకబ్జాలపై ఎమ్మెల్యే మురళీనాయక్ హాట్ కామెంట్స్
- కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా వదలమంటూ వార్నింగ్
- పూర్తి ఆధారాలతో నిరూపించి తిరిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక
- ఎన్నికల ప్రచారానికి వస్తే తరిమికొట్టాలని ప్రజలకు పిలుపు
- వివాదాస్పదంగా మారిన అనంతారం సేవాలాల్ స్థలం
- శ్రేణులతో కలిసి ఆలయం వద్దకు శంకర్‌నాయక్..
- బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
- మానుకోటలో పొలిటికల్ వార్

03



**మళ్లీ తెరపైకి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అక్రమాలు**

బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ భూకబ్జాల అంశం మరోమారు చర్చనీయాంశం అవుతోంది. ఎమ్మెల్యేగా ఉన్న పదేండ్ల కాలంలో శంకర్‌నాయక్ అంతులేని అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వ జాగలపై ఆయన కన్ను పడిందంటే ఖతమే అన్న విమర్శలున్నాయి. మహబూబాబాద్ పట్టణ శివారుతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో వందల ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించారనే ఫిర్యాదులు అందాయి. గత నవంబర్‌లో భూకబ్జా వ్యవహారంలో హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు కూడా నమోదైంది. ఈ క్రమంలోనే తాజాగా మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్.. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాలపై విరుచుకుపడటం, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించడం కలకలం రేపుతోంది. కబ్జాచేసిన భూములను పూర్తి ఆధారాలతో నిరూపించి తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది. అనంతారం గ్రామంలోని సేవాలాల్ ఆలయ భూమిని సర్పంచ్‌ను బెదిరించి ఆక్రమించారని, సేవాలాల్ ఆలయం మీది కాదు, గిరిజన బిడ్డలదని మురళీనాయక్ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఇవాళ శంకర్‌నాయక్ తన అనుచరులతో కలిసి సేవాలాల్ ఆలయానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. కాసేపు శంకర్‌నాయక్‌కు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. మొత్తంగా మురళీ నాయక్ వర్సెస్ శంకర్‌నాయక్ ఎపిసోడ్ మానుకోట రాజకీయాల్లో కాకరేపింది.

- అక్షరదర్బార్, వరంగల్

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

- ఏవోబీలో నాలుగు భారీ డంప్‌లు స్వాధీనం
- డంప్‌లో బాంబ్‌లు, డిటోనేటర్లు, తుపాకులు
- బాంబులను నిర్వీర్యం చేసిన పోలీసులు
- గతంలోనూ అటవీ ప్రాంతంలో మందుపాతరలు
- గుర్తించిన భద్రతా బలగాలు..

03

## మారరా?

**ఏసీబీ వలలో నలుగురు ఉద్యోగులు**







02

- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన లంచావతారులు
- జోగులాంబ గద్వాల జిల్లా డీపీవో, పంచాయతీ సెక్రటరీ
- రంగారెడ్డి జిల్లాలో విద్యుత్ శాఖ ఏడీఈ
- నల్గొండ జిల్లాలో కమ్యూనిటీ సర్వేయర్..
- దాడులు జరుగుతున్నా మారని అధికారుల తీరు..
- చర్చనీయాంశం అవుతున్న ఏసీబీ రైడ్స్

శుక్రవారం
14.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# పాత్రదారుల్లో ఎవరెవరు?

- రాంపూర్ భూభాగోతంపై ప్రభుత్వ నిఘా విభాగాల ఆరా
- వ్యవసాయ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో లోతుగా సమాచార సేకరణ
- అప్పటి తహసిల్దార్, ఆర్ఐ కీలకంగా వ్యవహరించారని గుర్తింపు!
- 'అక్షరదర్బార్' కథనాలపై రెవెన్యూ శాఖలో చర్చ

**అక్షరదర్బార్, హనుమకొండ :**

రాంపూర్ గ్రామంలో జరిగిన భూభాగోతంపై ప్రభుత్వ నిఘా విభాగాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఈ అక్రమ వ్యవహారంలో పాత్రదారులు ఎవరెవరు ఉన్నారనే కోణంలో సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ రెవెన్యూ రికార్డులు సరిగా లేవని గుర్తించి 1.19 ఎకరాల వ్యవసాయ భూమిపై కన్నేసిన కబ్జాదారులెవరు, తప్పుడు రికార్డులు సృష్టించడం ద్వారా భూకబ్జాదారులకు సంపూర్ణ సహకారాన్ని అందించిన రెవెన్యూ అధికారుల్లో ఎవరి పాత్ర ఎంత? ఉందనేది కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం.

హనుమకొండ జిల్లా కాజీపేట మండలం రాంపూర్ గ్రామంలో భూ కబ్జాదారులు రెవెన్యూ రికార్డులు సరిగా లేని 1.19 ఎకరాల వ్యవసాయ భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ ఏ, ప్లాన్ బీ రూపొందించుకోవడం, రెండేళ్ల క్రితం ప్లాన్ బీ అమలుతో రెవెన్యూ అధికారుల హెల్ప్ తీసుకోవటం, ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులు 2016 లోపు చనిపోయిన నలుగురు వ్యక్తులు తమ ఎదుట హాజరై అఫిడవిట్లు అందజేశారని పేర్కొనటం, కలెక్టర్ అనుమతి పొంది రూ.కోట్ల విలువైన 1.19 ఎకరాల వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జాదారులు సూచించిన వ్యక్తి పేర అక్రమ రిజిస్ట్రేషన్ చేయటంపై 'అక్షరదర్బార్' పత్రికలో మంగళ, బుధ, గురువారం వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే.
ఈ కథనాలు స్థానికంగా తీవ్ర చర్చకు తెర లేపాయి. రెవెన్యూ శాఖలోనూ ఈ అక్రమ వ్యవహారంపై


అఫిడవిట్‌పై
ఆత్మల సంతకాలు!
విలువైన స్థలంపై భూ కబ్జాదారుల కన్ను
- వదిలి వెళ్లాలని స్థలం యజమానులకు బెదిరింపులు
- ససేమిరా అనటంతో ప్లాన్ బీ అమలు
- చనిపోయిన పట్టాదారు వారసురాలిగా తెరపైకి ఓ మహిళ పేరు
- ఆమె పేర ఆస్తి మార్పిడి చేస్తే అభ్యంతరం లేదని మృతి చెందిన వారసుల పేర అఫిడవిట్ ల సృష్టి
- తన ముందు హాజరైనట్లు తహసీల్దార్ చనిపోయిన వారి పేర స్టేట్ మెంట్
- భూకబ్జాదారుల పరమైన రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూమి
- సమాధులే సాక్ష్యాలుగా అక్రమ రిజిస్ట్రేషన్

-అక్షరదర్బార్, హనుమకొండ
దర్బార్ 12 Feb 2025 - Page 1 https://www.aksharadarbar.com/epaper/clip/10927

మరోసారి చర్చ జరిగింది. అయితే ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో పాత్రదారులని ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసిల్దార్ ప్రస్తుతం పొరుగు జిల్లాలోని ఓ మండలంలో పనిచేస్తున్నారు. ఈ భూ బాగోతం జరిగిన సమయంలో హనుమకొండ జిల్లాలో పనిచేసిన కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు కూడా ప్రస్తుతం ఇతర జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా 'అక్షరదర్బార్' పత్రికలో రాంపూర్ భూ వ్యవహారానికి సంబంధించి వెలువడిన కథనాలపై ప్రస్తుతం హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న ఉన్నతాధికారులూ ఆరా తీసినట్లు సమాచారం.

### రంగంలోకి నిఘా విభాగాలు..

అసలు ఏం జరిగిందనేది కిందిస్థాయి అధికారుల ద్వారా రాంపూర్ భూబాగోతాన్ని తెలుసుకున్నట్లు సమాచారం. ప్రధానంగా రాంపూర్ అక్రమ రిజిస్ట్రేషన్ పై ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు రంగంలోకి దిగి సమాచారాన్ని లోతుగా సేకరిస్తున్నట్లు తెలిసింది. అసలు రాంపూర్ గ్రామంలో రెవెన్యూ రికార్డులు సరిగా లేవని గుర్తించి 1.19 ఎకరాలపై కన్నేసిన భూకబ్జాదారులెవరు, మొదట వారు 1.29 భూమిని తమకు రిజిస్ట్రేషన్ చేయాలని బాధితులను బెదిరించటం, బాధితులు ససేమిరా అనటం, అనంతరం రెవెన్యూ అధికారులను సంప్రదించటం, రెవెన్యూ అధికారులు తమకు అందజేయాల్సిన పత్రాలపై వారికి సూచనలు చేయడం నుంచి మొదలుకొని పట్టాదారు పేరు స్థానంలో ఓ మహిళకు హక్కులు కల్పించే వరకు జరిగిన తతంగం, ఈ వ్యవహారంలో 2016 లోపు వేరువేరుగా చనిపోయిన నలుగురు వ్యక్తులను వారసులుగా చూపుతూ తమ ఎదుట అఫిడవిట్లు అందజేశారని తహసిల్దార్ జిల్లా కలెక్టర్ సక్సేషన్ కోసం ప్రతిపాదించటం, ఆత్మల సంతకాలు, సమాధులే సాక్షులుగా 1.19 ఎకరాల భూమిని భూకబ్జాదారులు సూచించిన వ్యక్తి పేర మార్చటం వరకు జరిగిన వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంత ఉంది, ఎంత డబ్బు చేతులు మారిందనే వివరాలను నిఘా విభాగాల అధికారులు తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఈ క్రమంలో అప్పట్లో ఇక్కడ పనిచేసిన రెవెన్యూ ఇన్ స్పెక్టర్(ఆర్ఐ) కీలక భూమిక వహించారని నిఘా విభాగాల అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఆర్ఐతో కలిసి తహసిల్దార్ ఈ అక్రమ రిజిస్ట్రేషన్ కానిచ్చారని నిఘా విభాగాల అధికారులకు సమాచారం అందించినట్లు తెలుస్తుంది. ఈ భూభాగతంపై నిఘా విభాగాల అధికారులు నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిసింది.

# మారరా?

- ఏసీబీ వలలో నలుగురు ఉద్యోగులు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన లంచావతారులు
- జోగులాంబ గద్వాల జిల్లా డీపీవో, పంచాయతీ సెక్రటరీ
- రంగారెడ్డి జిల్లాలో విద్యుత్ శాఖ ఏడీఈ
- నల్గొండ జిల్లాలో కమ్యూనిటీ సర్వేయర్..
- దాడులు జరగుతున్నా మారని అధికారుల తీరు..
- చర్చనీయాంశం అవుతున్న ఏసీబీ రైడ్స్

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అవినీతి నిరోధక శాఖ అధికారులు ఎన్ని దాడులు చేస్తున్నా.. లంచగొండి ఆఫీసర్లలో మాత్రం మార్పు రావడంలేదు. తరచూ ఏదో





ఒకచోట ఏసీబీ వలకు చిక్కుతూనే ఉన్నారు. తాజాగా శుక్రవారం రాష్ట్రంలో నలుగురు ఉద్యోగులు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. జోగులాంబ గద్వాల జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, అదే జిల్లాకు చెందిన పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, గచ్చిబౌలి విద్యుత్ ఏడీఈ సతీష్, నల్గొండ జిల్లా మర్రిగూడ మండల సర్వేయర్ రవి ఏసీబీకి పట్టుబడ్డారు.

### రూ. 50 వేలు తీసుకుంటూ ఏడీఈ..

గృహ వినియోగానికి ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటూ వచ్చిన వినియోగదారుడి నుంచి డబ్బులు డిమాండ్ చేసి ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు విద్యుత్ ఏడీఈ. గచ్చిబౌలి ఏడీఈ కార్యాలయంపై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. వినియోగదారుడి నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటూ గచ్చిబౌలి ఏడీఈ సతీష్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోయాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చేందుకు ఓ వినియోగదారు నుంచి ఏడీఈ సతీష్ రూ. 75 వేలు డిమాండ్ చేశాడు. సదరు బాధితుడు ముందుగా 25 వేలు ముట్టచెప్పాడు. మిగిలిన యాభై వేలు ఇవ్వాలని వేధిస్తుండటంతో ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో శుక్రవారం మిగతా రూ. 50 వేలు ఇస్తుండగా ఏబీసీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏడీఈ సతీష్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు.

### రూ. 2 లక్షలు తీసుకుంటూ డీపీవో..

జోగులాంబ గద్వాల జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, అదే జిల్లాకు చెందిన పంచాయతీ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ ఏసీబీకి పట్టుబడ్డారు. బాధితుడి నుంచి రూ. 3 లక్షలు డిమాండ్ చేశారు. ఈ రోజు రూ. 2 లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ తహసీల్‌లోని కమ్యూనిటీ సర్వేయర్ లావుడ్య రవి రూ. 12 వేలు తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయాడు.

## బడుగు రజితకు నివాళులర్పించిన రేణికుంట్ల సదయ్య

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండలం తహరాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడుగు రవీందర్,అశోక్ సోదరి బడుగు రజిత ఇటీవల పరమపదించినారు. శుక్రవారం ఆమె దశదినకర్మ కార్యక్రమానికి పరకాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రేణుకుంట్ల సదయ్య హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహరాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కుక్కల బిక్షపతి, కొమ్ముల సంతోష్,రేణికుంట్ల కుమారస్వామి, ధారంగుల చంద్రప్రకాష్,వల్లెపు దిలీప్ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సురేఖ

# ఈపీటీఆర్ఐని గాడిలో పెట్టాలి

- సంస్థ అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలి
- నిధుల సమీకరణ బాధ్యత ప్రభుత్వానిది..
- పర్యావరణ పరిరక్షణ, శిక్షణ సంస్థని తనిఖీ చేసిన మంత్రి కొండా సురేఖ

అక్షరదర్బార్, హైదరాబాద్: గచ్చిబౌలిలోని తెలంగాణ రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, శిక్షణ సంస్థని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంస్థ సమస్యల నిలయంగా మారడంపై సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సంస్థని గాడిలో పెట్టాలని, తగిన అవసరాలు ఏంటో సమగ్రంగా నివేదిక అందజేయాలని ఈపీటీఆర్ఐ సంస్థ డైరెక్టర్ జనరల్ అహమద్ నదీంకి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థకి గవర్నమెంట్ సంస్థల ద్వారా ప్రైవేట్ కి ఇచ్చే పనులని ఈపీటీఆర్ఐకి నామినేషన్ పద్ధతిలో ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంస్థని ఆధునీకరించేందుకు ప్రభుత్వం నుండి కావాల్సిన నిధుల కోసం తగిన ప్రతిపాదనలను పంపించాల్సిందిగా మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గ్రీన్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా నిరుద్యోగ యువతకి అందిస్తున్న శిక్షణ పొందుతున్న వాళ్లకి సర్టిఫికెట్స్ అందజేశారన్నారు. సంస్థని తనిఖీ చేసి సమస్యలని అడిగి తెల్సుకొని తగిన పరిష్కారాలు చూపడాన్నిఉద్యోగులు హర్షిస్తూ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సురేఖతో పాటు అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ ఆర్ ఎం డోబ్రియల్, ఈపీటీఆర్ఐ సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ స్వరాజ్, డాక్టర్ జీ రమేష్, సంస్థ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్స్ లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, వరంగల్: దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ లో వరంగల్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలుర కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2024–25 విద్య సంవత్సరంలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి. రాహుల్ (77.92), బి. బాలరాజు(73.39), ఆర్.కిరణ్ కుమార్ (71.29), ఏం.వినయ్ కుమార్ (70.09), వంశీ కుమార్ (67.94), ఏం. ఈశ్వర్ (66.29), బి.వీరన్న(64.66), బి.కార్తీక్ (62.54) శాతం మార్కులు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి.రామ్ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ మధు తెలిపారు. వీరితో పాటు ఇంకా 8 మంది విద్యార్థులకు మే 2025 లో జరిగే ఐఐటీ అడ్వాన్స్డ్ పరీక్షల్లో అర్హత పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, సిబ్బందిని వారు అభినందించారు.

## మవోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- ఏవోబీలో నాలుగు డంప్‌లు స్వాధీనం
- బాంబులు, డిటోనేటర్లు, తుపాకులు
- నిర్వీర్యం చేసిన పోలీసులు
- గతంలోనూ అటవీప్రాంతంలో మందుపాతరలు
- గుర్తించిన భద్రతా బలగాలు..

అక్షరదర్బార్, మల్కన్‌గిరి: ఆంధ్ర , ఒడిస్సా సరిహద్దుల్లో మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. నాలుగు చోట్ల మావోయిస్టులు అమర్చిన డంప్‌లను బీఎస్ఎఫ్ పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఏవోబీలో మల్కన్‌గిరి జిల్లా పొడియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీప్రాంతంలో బీఎస్ఎఫ్కు చెందిన రెండో బెటాలియన్ పోలీసులు గాలింపు చర్యలకు వెళ్లారు. వీరికి గురువారం సాయంత్రం నాలుగు చోట్ల అమర్చిన డంప్‌లు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ డంప్‌లలో 5 కిలోల బరువైన ప్రెషర్ బాంబు, 5 టిఫిన్ ఐఈడీ బాంబులు, మూడు ఎలక్రిక్ డిటోనేటర్లు, ఎలక్ట్రికల్ వైర్, రెండు ఎస్ఎంబీఎల్ తుపాకీలు స్వాధీనం చేసుకున్నట్లు మల్కన్‌గిరి జిల్లా పోలీసు కార్యాలయం ప్రకటించింది. స్వాధీనం చేసుకున్న బాంబ్‌లను సంఘటనా స్థలంలో నిర్వీర్యం చేసినట్లు పోలీసులు తెలిపారు.

### పోలీసులే లక్ష్యంగా..

గత ఏడాది కూడా ఇలాగే ఆంధ్ర – ఒడిశా సరిహద్దులో మావోయిస్టులు ఏర్పాటు చేసిన మందుపాతరలను పోలీసులు కనుగొన్నారు. అటవీ ప్రాంతంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను వారు స్వాధీనం చేసుకున్నారు. కలిమెల పోలీస్‌స్టేషన్ పరిధిలో బొడిగెట్టకు చెందిన బీఎస్ఎఫ్ బలగాలు మావోయిస్టుల కోసం గాలిస్తుండగా గొంపకొండ కెనాల్ వంతెన దగ్గర మావోయిస్టులు అమర్చిన ఆ మందుపాతరను గాలింపు బలగాలు గుర్తించాయి. వీటిని తీసేందుకు ఎంతో శ్రమించారు.

## టార్గెట్ శంకర్ నాయక్!

**మళ్లీ తెరపైకి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అక్రమాలు**



- భూకబ్జాలపై ఎమ్మెల్యే మురళీనాయక్ హాట్ కామెంట్స్
- కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా వదలమంటూ వార్నింగ్
- పూర్తి ఆధారాలతో నిరూపించి తిరిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరిక
- ఎన్నికల ప్రచారానికి వస్తే తరిమికొట్టాలని ప్రజలకు పిలుపు
- వివాదాస్పదంగా మారిన అనంతారం సేవాలాల్ స్థలం
- శ్రేణులతో కలిసి ఆలయం వద్దకు శంకర్‌నాయక్..
- బీఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు
- మానుకోటలో పొలిటికల్ వార్

అక్షరదర్బార్, వరంగల్: బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ భూకబ్జాల అంశం మరోమారు చర్చనీయాంశం అవుతోంది. ఎమ్మెల్యేగా ఉన్న పదేండ్ల కాలంలో శంకర్‌నాయక్ అంతులేని అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వ జాగలపై ఆయన కన్ను పడిందంటే ఖతమే అన్న విమర్శలున్నాయి. మహబూబాబాద్ పట్టణ శివారుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వందల ఎకరాల అసైన్డ్, ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించారనే ఫిర్యాదులు అందాయి. గత నవంబర్‌లో భూకబ్జా వ్యవహారంలో హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు కూడా నమోదైంది. ఈ క్రమంలోనే తాజాగా మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్.. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ భూకబ్జాలపై విరుచుకుపడటం, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించడం కలకలం రేపుతోంది. కబ్జాచేసిన భూములను పూర్తి ఆధారాలతో నిరూపించి తిరిగి స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం హాట్ టాపిక్‌గా మారింది. అనంతారం గ్రామంలోని సేవాలాల్ ఆలయ భూమిని సర్పంచ్‌ను బెదిరించి ఆక్రమించారని, సేవాలాల్ ఆలయం మీది కాదు, గిరిజన బిడ్డలదని మురళీనాయక్ హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ఇవాళ శంకర్‌నాయక్ తన అనుచరులతో కలిసి సేవాలాల్ ఆలయానికి వెళ్లగా పోలీసులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. కాసేపు శంకర్‌నాయక్‌కు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. మొత్తంగా మురళీనాయక్ వర్సెస్ శంకర్‌నాయక్ ఎపిసోడ్ మానుకోట రాజకీయాల్లో కాకరేపింది.

### బెదిరింపులు.. కబ్జాలు !

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు వివాదాలు కొత్తేంకాదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన మహబూబాబాద్‌తోపాటు వరంగల్ నగరంలోనూ భూదందాలు మొదలుపెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం కాజీపేట శివారులో అసైన్డ్ ల్యాండ్ లాక్కున్నారని, బాధితులపై దౌర్జన్యానికి దిగారనే వ్యవహారం అప్పట్లో కలకలం రేపింది. బాధితులు ధర్మసాగర్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. ఆ తర్వాత గత నవంబర్‌లో హనుమకొండలోని న్యూశాయంపేటలో కూడా నిరుపేద కుటుంబానికి చెందిన భూమిని కబ్జా చేసేందుకు శంకర్ నాయక్ ప్రయత్నించారు. బాధితులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేయటంతో వారు సుబేదారి పోలీసులను ఆశ్రయించగా శంకర్‌నాయక్‌పై భూకబ్జా కేసు నమోదు చేయడం సంచలనంగా మారింది. ఇవే కాకుండా వరంగల్ మహానగరంలోని పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడ్డారని విమర్శలు బలంగా వినిపించాయి. ఈక్రమంలోనే తాజాగా మానుకోట శివారులోని అనంతారంలో గల సేవాలాల్ ఆలయ స్థలాన్ని శంకర్‌నాయక్ కబ్జాచేశాడని ఎమ్మెల్యే మురళీనాయక్ ఆరోపించడం ఈ ఇద్దరి మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది.

### వదిలపెట్టను..

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌పై మానుకోట కాంగ్రెస్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఫైర్ అయ్యారు . పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని శంకర్ నాయక్ వందల ఎకరాలని కబ్జా చేశాడని మురళీనాయక్ ఆరోపించారు. గురువారం మండలంలో ని మల్యాల గ్రామంలో హార్టీకల్చర్ కాలేజీ కోసం భూపరిశీ లన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మా ట్లాడిన మురళీనాయక్ శంకర్‌నాయక్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్యాల శివారులో ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. శంక ర్‌నాయక్‌తోపాటు, ఆయన కూతరు పేరుతో కబ్జా చేశారన్నారు. శంకర్ నాయక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. కబ్జా చేసిన భూములను పూర్తి ఆధారాలతో నిరూపించి తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. అనంతారం గ్రామ పరిధిలో శంకర్ నాయక్ కబ్జా చేసిన సేవాలాల్ స్థలంలో ప్రతి గిరిజన బిడ్డకు హక్కు ఉంటుందన్నారు. అంతేకాక మెడికల్ కాలేజ్ పక్కన 34 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన చిట్టా తన వద్ద ఉందన్నారు. సేవాలాల్ ట్రస్ట్ మీది కాదు, గిరిజన బిడ్డలది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శంకర్ నాయక్‌ను గ్రామాల్లో తిరగ నీయకుండా తరిమికొట్టండి అని మురళీనాయక్ హాట్ కామెంట్స్ చేశారు.

## ఏసీబీ వలలో ఏడీఈ

- రూ. 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన సతీష్



అక్షరదర్బార్, హైదరాబాద్: మరో అవినీతి చేప ఏసీబీ వలకు చిక్కింది. గృహ వినియోగానికి ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటూ వచ్చిన వినియోగదారుడి నుంచి డబ్బులు డిమాండ్ చేసి ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు విద్యుత్ ఏడీఈ. గచ్చిబౌలి ఏడీఈ కార్యాలయంపై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. వినియోగదారుడి నుంచి రూ. 50 వేలు లంచం తీసుకుంటూ గచ్చిబౌలి ఏడీఈ సతీష్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోయాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చేందుకు ఓ వినియోగదారు నుంచి ఏడీఈ సతీష్ రూ. 75 వేలు డిమాండ్ చేశాడు. సదరు బాధితుడు ముందుగా 25 వేలు ముట్టచెప్పాడు. మిగిలిన యాభై వేలు ఇవ్వాలని వేధిస్తుండటంతో ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో శుక్రవారం మిగతా రూ. 50 వేలు ఇస్తుండగా ఏబీసీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏడీఈ సతీష్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు.

## ఘరానా దంపతుల ఆటకట్టు !

- సులువుగా డబ్బు సంపాదించేందుకు పథకం..
- గంజాయి రవాణాను ఎంచుకున్న భార్యభర్తలు
- ఒడిషా నుంచి సూరత్‌కు రైలులో చేరవేత
- వరంగల్‌లో పోలీసులకు పట్టుబడిన నిందితులు

అక్షరదర్బార్, వరంగల్: గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఒడిషాకు చెందిన కిలాడీ దంపతులను మిల్స్‌కాలనీ, డ్రగ్స్ కంట్రోల్ టీం, రైల్వే ప్రోటేక్షన్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఘరానా దంపతుల నుండి సుమారు రూ. 6 లక్షల విలువ గల 24 కిలోల గంజాయి ప్యాకేట్లతో పాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి మిల్స్‌కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం వివరాలను వెల్లడించారు. ఒడిషాకు చెందిన గౌగి శంకర్ దాస్, పూర్ణిమ భార్యభర్తలు. ప్రస్తుతం సూరత్‌లో నివాసం వుంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనుకొని గంజాయి రవాణాను ఎంచుకున్నారు. ఇందుకోసం ఈ దంపతులు గంజాయిని ఒడిషా నుండి తీసుకవచ్చి సూరత్‌లో విక్రయించేవారు. గతంలో ఒడిషాలో పరిచయం వున్న స్మగ్లర్ల వద్ద గంజాయి కోనుగోలు చేసి రహస్యంగా బ్యాగుల్లో భద్రపర్చి రైలు ద్వారా ముంబై మీదుగా సూరత్‌కు తరలించేవారు. ఇదే తరహాలో కిలాడీ దంపతులు పలుమార్లు గంజాయిని సూరత్‌కు తరలించారు. ఈరోజు కోనార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తూ పోలీసులకు పట్టుబడుతామనే భయంతో నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్‌లో దిగి మరో మార్గంలో ముంబై వేళ్ళేందుకు రెడీ అయ్యారు. మూడో ప్లాట్‌ఫాం నుండి బయటికి పోయేందుకు ప్రయత్నిస్తుండగా అదే సమయంలో డ్రగ్స్ కంట్రోల్ టీంతో కల్సి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మిల్స్‌కాలనీ ఎస్సై సురేష్ నిందితులను అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి బ్యాగుల్లో గంజాయిని బయటపడింది. దీంతో దంపతులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



గంజాయి తరలిస్తూ పట్టుబడిన దంపతులు

శుక్రవారం
14.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

## న్యాయవాదుల నిరసన

- మహిళా న్యాయమూర్తిపై దాడికి నిరసన
- విధులు బహిష్కరించి ధర్నా

అక్షరదర్బార్, హన్మకొండ: రంగారెడ్డి జిల్లా కోర్టులో మహిళా న్యాయమూర్తిపై దాడిని నిరసిస్తూ వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు గేటు ముందు ధర్నా చేశారు. రోజు రోజుకు న్యాయవాదులు, న్యాయమూర్తులపై దాడులు పెట్రేగిపోతున్నాయని అన్నారు. న్యాయవాదుల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్స్ దుస్సా జనార్ధన్, బైరపాక జయకర్, వరంగల్ హనుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, ముద్దసాని సహోదర్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, పులి సత్యనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా న్యాయమూర్తిపై దాడిని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భీమనాథ శ్రీనివాస్, నాయకులు కొత్తపల్లి చిరంజీవి పాల్గొన్నారు.

## ఇసుక ఓవర్ లోడ్ కు ఇక చెక్..

- వల్లెంకుంట క్రాస్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

అక్షర దర్బార్, మల్హర్ : ఓవర్ లోడ్ తో వెళ్లే ఇసుక లారీలకు చెక్ పెట్టడానికి కొయ్యూరు పోలీసులు ఆధ్వర్యంలో వల్లెంకుంట క్రాస్ వద్ద చెక్పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ నరేష్ గౌడ్ తెలిపారు. ఈ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఓవర్ లోడ్ తో ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా గురువారం రాత్రి ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఇసుక లారని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం

- పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన
- గ్రామ అభివృద్ధికి రూ.50 లక్షలు పెట్టినట్లు వెల్లడి
- బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యమంటున్న నడికూడ మాజీ సర్పంచ్


వాటర్ ట్యాంక్ ఎక్కిన మాజీ సర్పంచ్

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు గ్రామ అభివృద్ధి కోసం పెట్టిన బిల్లులు రాకపోవడంతో శుక్రవారం నడికూడ గ్రామంలో వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించాడు. 2018లో సర్పంచ్ గా గెలిచినప్పటి నుంచి గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి పనులు చేశానని కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఇంతకాలమైనా మాకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పుల బాధలు భరించలేక కుటుంబ సభ్యులందరం రోడ్డుపై పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి రూ.50 లక్షల పైచిలుకు అప్పులు తెచ్చానని పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్


ఎడ్ల సంతోష్ అధ్యక్షుడు


దొమ్మటి రవీందర్ ప్రధాన కార్యదర్శి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మటి రవీందర్, ఉపాధ్యక్షులుగా బండారి రాజు, గట్టు రవీందర్,అరిగేలా జనార్ధన్, సంయుక్త కార్యదర్శులుగా పల్నాటి రాజు, కడపాక రవి, బొచ్చు భూపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సల్పాల తిరుపతి, కోశాధికారిగా సంగెమ్ శేఖర్, మీడియా ఇంచార్జిగా కార్కూరి సతీష్,ఈసీ సభ్యులుగా యాంసాని రాజు, కె. దేవేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు సంతోష్, దొమ్మటి రవీందర్ మాట్లాడుతూ.. తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ కు, ఎన్నికకు సహకరించిన జిల్లాలోని జర్నలిస్ట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- వీరాంజనేయ మిల్లుపై 6ఏ కేసు నమోదు
- ఓ రేషన్ డీలర్ నుండి నేరుగా మిల్లులోకి బియ్యం

అక్షర దర్బార్,కేసముద్రం : కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని వీరాంజనేయ రైస్ మిల్లులో శుక్రవారం రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పక్క గ్రామంలోని ఓ రేషన్ డీలర్ నుండి 15 క్వింటాళ్ల బియ్యం వీరాంజనేయ రైస్ మిల్లుకు తరలిస్తున్నారని సమాచారం తెలియడంతో దాడులు నిర్వహించామని తెలిపారు. ఈ రేషన్ బియ్యాన్ని మిల్లు నిర్వాహకులు నూకలుగా పట్టి విక్రయిస్తున్నారని తెలిపారు. మిల్లుపై 6ఏ కేసు నమోదు చేసి బియ్యాన్ని సీజ్ చేసి ఏంఎల్ పాయింట్ కు తరలించామని తెలిపారు.

# పుల్వామా అమర జవాన్ల త్యాగం స్ఫూర్తిదాయకం

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాధరి సిద్దు



అక్షర దర్బార్,తొర్రూరు : పుల్వామా అమర జవాన్ల త్యాగం స్ఫూర్తిదాయకమని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగాధరి సిద్ధూ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక దత్తు జూనియర్ కళాశాలలో అమర జవాన్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019లో జమ్మూ నుంచి శ్రీనగర్ వెళ్తున్న భారత సైనికులపై పుల్వామా వద్ద పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రముకలు దొంగ చాటుగా బాంబు దాడులకు పాల్పడి 20 మందిని పొట్టన పెట్టుకున్నారని, వారి ఆత్మలకు శాంతి చేకూరేలా ప్రతి భారతీయుడు వారికి నివాళులర్పించాలని కోరారు. దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా బలిదానం చేసిన అమర జవాన్ల కుటుంబాలకు యావత్తు దేశం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ బంక్ లో పెట్రోల్ కు బదులు నీళ్లు

- కంగుతిన్న వినియోగదారుడు
- ఇదేంటని ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానం


పెట్రోల్ బాటిల్ లో నీటిని చూపుతున్న వినియోగదారుడు

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు– నర్సంపేట ప్రధాన రహదారిలోని భద్రకాళి దేవాలయం ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకులో పెట్రోల్ కు బదులు నీళ్లోస్తున్నాయి. డివిజన్ కేంద్రానికి చెందిన హరిబాబు అనే వినియోగదారుడు తన వాహనంలో రూ.100 పెట్రోలు పోసుకుని ఇంటికి వెళ్ళాడు. ఉదయం తన బైకును స్టార్ట్ చేయడంతో స్టార్ట్ కాలేదు. అనుమానం వచ్చిన వాహనదారుడు వాహనంలోని పెట్రోలు బయటకు తీసి చూడగా పెట్రోల్ బదులు నీళ్లు దర్శనమిచ్చాయి. దీంతో వినియోగదారుడు బంకు సిబ్బందిని ఇదేమిటని ప్రశ్నించడంతో మేము చేసేది ఏమీ లేదని సమాధానమిచ్చారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పెట్రోల్ బంకులో మోసం జరుగుతుందని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# లింగమంతుల స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి


స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నెక్కొండ : నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామంలో కొనసాగుతున్న లింగమంతుల స్వామి జాతరకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబీసీఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కుసుమ చెన్నకేశవులు. చల్ల శ్రీపాల్ రెడ్డి నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి దూదిమెట్ల కొమురయ్య ఈదునూరి సాయికృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ రవి, గొలుసు రమేశ్ సార్ వెంకట్రాం బాలాజీ భద్రయ్య యాదగిరి బానోత్ శంకర్ నాయక్ రెడ్లవాడ గ్రామం మాజీ ఉపసర్పంచ్ బర్ల వీరభద్రం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల రాజు దూదిమెట్ల రాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, కేసీఆర్
# యూత్ కాంగ్రెస్సే..



- నాయకుల చుట్టూ తిరిగితే పదవులు రావు
- డబ్బుతో ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమ వీడాలి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలవాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- గాంధీభవన్ లో యూత్ కాంగ్రెస్ నేతల ప్రమాణ స్వీకారం

అక్షరదర్బార్, హైదరాబాద్: చంద్రబాబు, కేసీఆర్ యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చారని.. వీరితోపాటు పార్టీలోని అగ్ర నాయకులు అంతా యూత్ కాంగ్రెస్ నుంచే వచ్చిన వారేనని.. అది యూత్ కాంగ్రెస్ కు ఉన్న పవర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ బలం, బలగమని.. యూత్ కాంగ్రెస్ శక్తి ఏమిటో మాకు తెలుసని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. గాంధీభవన్ లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ నేతల ప్రమాణ స్వీకారా నికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివచరణ్ రెడ్డి, ఉపాధ్యక్షు డిగా మిట్టపల్లి వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కష్టపడి పని చేస్తే పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని.. అనిల్ యాదవ్, బల్మూరి వెంకట్ ఇందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వీరిద్దరికీ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. కొందరు పదవులు రావడం లేదని నిరాశ చెందుతున్నా రు. టైమ్ వచ్చినప్పుడు అవకాశాలు వస్తాయి.. ఎవరూ పోరాటం ఆపొద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

### కేసీఆర్ మోసం చేస్తే మనకు అధికారం

దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత రుణమాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.. భూమి లేని వ్యవసాయ కూలీలకు రైతు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తున్నామని తెలిపారు. పేదలఆత్మగౌ రవం కోసం ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నామ న్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూమ్ పేరుతో కేసీఆర్ ఊరించి మోసం చేశారని.. ఆయన మోసం చేశారు కాబట్టే ప్రజలు మనకు అధికారం ఇచ్చారని అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని.. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యూత్ కాంగ్రెస్ దేనని అన్నారు. మాకు పాలనే సరిపోతుందని.. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మీరే తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతీ కార్యకర్తకు పదవి ఇస్తామ న్నారు. డబ్బులతోనే గెలిచే అవకాశం ఉంటే.. కేసీఆర్ 100 సీట్లు గెలిచే వారని.. సొమ్ముతోనే ఎన్నికల్లో గెలు స్తామనే భ్రమ వీడొదని సూచించారు. ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడదని హితవు పలికారు. స్థాని క సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

## ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి

### కాళోజీ జంక్షన్లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

అక్షరదర్బార్, వరంగల్: ఈనెల 20వ తేదీన న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ నేతలు పిలుపునిచ్చారు. హన్మకొండ కాళోజీ జంక్షన్లో పోస్టర్ ఆవిష్కరించారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు కోసం, తెలంగాణలో ప్రజాస్వామిక వాతా వరణం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన అందిస్తామని వాగ్దానం చేసింది కానీ రాష్ట్రంలో ప్రశ్నించే గొంతులను మేధావుల విప్లవ సంస్థల నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తు న్నదని మండిపడ్డారు. గత ప్రభుత్వాల మాదిరిగానే బూటక ఎన్కౌంటర్లు చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, గంగుల దయాకర్, ఏఐ కేఎంఎస్ నాయకులు ఇనుముల కృష్ణ, మన్నే కరుణాకర్, పీడీఎస్‌యూ నాయకులు మద్రి మహేష్, ఉదుత గణేష్, పవన్, సుమన్, శ్రీనివాస్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.






సదస్సులో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝా, హాజరైన పోలీస్ ఉన్నతాధికారులు

# మానసిక ఒత్తిళ్లతో ప్రమాదం

- క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దు
- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: విధి నిర్వహణలో గాని లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యలతో ఒత్తిళ్లకు గురవుతే శ్రేయోభి లాషులకు లేదా స్నేహితులకు తెలియజేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. విధి నిర్వహణతో పాటు వ్యక్తిగతంగా ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లను నియంత్రించడం ఎలా అనే అంశంపై అవగా హన సదస్సు శుక్రవారం పోలీస్ కమిషనరేట్‌లోని రుద్ర మదేవి ప్రాంగణంలో నిర్వహించారు. సదస్సుకు సీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీస్ ఉద్యోగులకు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కో నాల్సి వుంటుందన్నారు. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఒత్తిళ్లను అధిగమించవ చ్చని, కానీ వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వుంటుందని. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడుతుందని. ముఖ్యంగా క్షణికావే శంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని. ఒత్తిళ్లు అధిగమించే దుకుగాను రోజు కొద్దిసేపు వ్యాయామం లేదా యోగకు సమయాన్ని కేటాయించాలని సూచించారు. మీ భావాలను ఇతరులతో పంచుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు చేసుకోవడంతోపాటు, ఆరోగ్యానికి హాని కలిగించే అలవాట్లకు దూరంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏసీపీలు జితేందర్, మధుసూదన్, నాగయ్య, అనంతయ్య, ఏవో రామకృష్ణతో పాటు ఆర్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వన దేవతలకు సీతక్క మొక్కులు

అక్షరదర్బార్, ములుగు: వన దేవతలకు మంత్రి సీతక్క మొక్కులు చెల్లించుకున్నారు. ములుగు జిల్లా ఐలాపూర్, కొండాయితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెల్పమల్లలో కొలువుదీరిన సమ్మక్క–సారలమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొండా యి, ఐలాపూర్, బయ్యక్కపేటలో కొలువుదీ రిన సమ్మక్కసారలమ్మ జాతరకు నిధులు కేటాయించామని మంత్రి సీతక్క తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ను కలిసిన జిల్లా నాయకులు

అక్షర దర్బార్, దుగ్గొండి: రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డిని శుక్రవారం గాంధీభవన్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పొదిల నరేష్ ఆధ్వర్యంలో దుగ్గొండి మండల యూత్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్ , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు కోరే రాజేష్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గోర్కటి నవీన్ కుమార్ ,పోడేటి వినోద్ , కొలుగూరి కరుణాకర్ పాల్గొన్నారు.

## నాగులమ్మ ఆలయానికి పోటెత్తిన సందర్శకులు



అక్షర దర్బార్ మల్హర్ : మండలంలోని కొయ్యూర్ గ్రామపరి ధిలోని పారెస్టులో నాగులమ్మ ఆలయానికి గురువారం సంద ర్శకులు పోటెత్తారు. మినీ మేడారం జాతరను పురస్కరించుకొని జరిగే ఈ జాతరకు భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వేల సంఖ్యలో సందర్శకులు వచ్చి నాగులమ్మని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. జాతరకు తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ ఏఎమ్మార్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915